## తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు !

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లు ప్రతిసవాళ్లతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీని ఎండగట్టడమే పనిగా బిఆర్ఎస్ పనిచేస్తోంది. విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా ఈ మధ్య సిఎం రేవంత్ కూడా ఘాటుగానే దాడి చేస్తున్నారు. ఎపిలో కూడా దాదాపు ఇదే తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ అధికార టిడిపి దుమ్మెత్తి పోస్తోంది. జగన్ కూడా ఎపిలో చట్టాలకు విలువ లేకుండా పోయిందని అంటున్నారు. మొత్తంగా అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కకు పోయాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. తమ రాజకీయం కోసం రాష్ట్ర అభివృద్ధిని, పాలనను పక్కన పెట్టారు. ఇకపోతే తెలంగాణలో అంతకుమించి అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పుడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పుడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీది రెండున్నరేండ్ల చెత్త పాలన అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బిఆర్ఎస్ అప్పులు చేసి, రాష్ట్రాన్ని ఆగం చేసిందని సిఎం రేవంత్ సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల పై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బిఆర్ఎస్ నేతలు సవాళ్లు విసరుతున్నారు. అసెంబ్లీ లేకపోతే వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరపున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనావైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని కెటిఆర్ చాలెంజ్ చేశారు.కాగా,కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఇలా రోజుకో సవాల్, ప్రతి సవాల్‌లో రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు అడపాదడపా బిజెపి, బిఆర్ఎస్‌లను లక్ష్యంగా నేరుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నా, అప్పుడే ఎలక్షన్ మూడ్ వచ్చేస్తున్నట్టు కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అదే తరహా ప్లానింగ్‌లో ఉన్నాయి. అందునా అధికారంలో ఉన్నాం కాబట్టి ఎక్కడా తగ్గకూడదన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో, ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టేందుకు అవసరమైన ఎత్తుగడలకు ఆయన పదును పెడుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే మళ్లీ కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, తానే సిఎంనని పదేపదే ప్రకటిస్తున్నారు. ఇదంతాఒక ఎత్తయితే విపక్ష బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టడంతో పాటు, బలంగా లేని చోట కాంగ్రెస్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారని తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ ఎక్కడైతే బలంగా లేదో అక్కడి నుంచే కార్యాచరణ మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టడానికి అక్కడి నుంచే యుద్ధం ప్రారంభించాలని సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో దీనికి సంబంధించిన చర్చలు గట్టిగానే నడుస్తున్నాయి. వచ్చే డిసెంబర్ నుంచి తన పొలిటికల్ స్కెచ్‌ని అమలు చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నట్టు తెలుస్తోంది. అందుకు ఇప్పటినుంచి గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని రెండోసారి అధికారంలోకి తీసుకొస్తానని ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా పొలిటికల్ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో ఉన్నారన్నది పొలిటికల్ టాక్. డిసెంబర్ తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలని రేవంత్ డిసైడ్ అయినట్టు కనపడు తోంది. అందుకోసం ప్రధానంగా ఉత్తర తెలంగాణ మీద ఫోకస్ పెట్టబోతున్నారట. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో ఆ విషయం నిరూపితమైంది కూడా. కానీ, ఉత్తర తెలంగాణలో బీజేపీ బలపడుతున్నందున ఇక అక్కడ ఫోకస్ చేయాలన్నది సీఎం ప్లాన్‌గా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ నుండి తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో భాగంగా బస్సు యాత్ర లేదంటే పాదయాత్ర చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడల్ని అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని సమాచారం. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలుపెట్టాలనుకుంటున్నట్లు అర్థం అవుతోంది. . ఓట్ బ్యాంకును పెంచుకోవడంతో పాటు,తన రెండున్నరేళ్ళ పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు కేంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించారు రేవంత్‌రెడ్డి. అది ఎలా ఉన్నా విపక్ష పార్టీలకు చెక్ పెట్టే లక్ష్యంతో ఏకంగా రెండు పార్టీలపై దాడిని ముమ్మరం చేశారు. దీంతో తెలంగాణలో రాజకీయం వేడెక్కింది. .

## తిరుచ్చి ఉప ఎన్నికపై వీడని ఉత్కంఠ

### పోటీ నుంచి తప్పుకున్న లారెన్స్

### నటి త్రిష పోటీ చేస్తారంటూ ప్రచారం

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగు పెడతారని ప్రచారం సాగుతోంది. తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరఫున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా



చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు త్రిష గానీ, ముఖ్యమంత్రి విజయ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాలకే పరిమితమైంది. అయినప్పటికీ త్రిష రాజకీయ అరంగేట్రంపై తమిళనాట ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తలకు పూర్తి స్పష్టత రానుంది. ఇక సినిమాల విషయానికి వస్తే త్రిష ప్రస్తుతం సినిమాలతోను బిజీగా ఉంది. ఇటీవల కరుప్పు చిత్రంతో పెద్ద హిట్ కొట్టిన త్రిష ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు పలు చిత్రాలకి సైన్ చేసింది. ఈ వయస్సులోను త్రిష వరుస అవకాశాలు అందిపుచ్చుకోవడం , అలానే మంచి హిట్స్ దక్కించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

# రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఇదిలావుంటే గురుకులాల్లో టెండర్లలో అవినీతి ఆరోపణలపై చర్చల్లో ట్విస్టు చోటు చేసుకుంది. కేటీఆర్, హరీశ్ రావు గన్‌పార్క్‌కు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గురుకులాల్లో అవినీతిపై చర్చకు హరీశ్ రావు సిద్ధమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గన్‌పార్క్ బయలు దేరారు. గురుకులాలపై చర్చకు మేము ప్రెస్‌క్లబ్ రమ్మంటే మంత్రులు గన్‌పార్క్ రమ్మన్నారు. మాకు ఎలాంటి భేషజాలు లేవు. మీరు రమ్మన్నారు మేము వస్తున్నామని తెలిపారు. చర్చకు ఎక్కడికైనా మేము సిద్ధమని పేర్కొన్నారు. ఎలాంటి గొడవలు వద్దు కూర్చొని మాట్లాడుకుందామన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారికి టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. ఒకవేళ మంత్రి జూపల్లి తెలంగాణ భవన్‌కు వెళ్తే..కేటీఆర్ చర్చించేందుకు రెడీగా ఉన్నారని పేర్కొన్నారు.కాగా, గన్‌పార్క్‌కు బయలు దేరిన హరీశ్ రావును పోలీసులు అడ్డుకోవడంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముగ్గురు మంత్రులు రమ్మంటేనే మేము వెళ్తున్నాం. ఎందుకు ఆపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. కావాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని చర్చలను అడ్డుకుంటుందని హరీశ్ రావు మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కారు దిగి పాదయాత్రగా వెళ్లేందుకు హరీశ్ రావు యత్నించారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆయన కిందపడిపోయారు. ఆ వెంటనే మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరీశ్‌తో పాటు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పారిపోయిందంటూ దుయ్యబట్టారు. అవినీతి జరిగింది కాబట్టే భయపడుతున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులూ చేరుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర కూర్చున్నారు. మంత్రులకు మద్దతుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గన్‌పార్క్‌కు వచ్చారు. తెలంగాణ మంత్రులు, మాజీ మంత్రుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో గన్‌పార్క్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అటు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్, తెలంగాణ భవన్ దగ్గర కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు. 'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం. మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అది నిజమా కాదా చెప్పాలన్నారు. ఇలా అప్పులు చేసి, ఎలా తీరుస్తారో ఎందుకు చెప్పలేదన్నారు. ఆ అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా మీడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నామని జూపల్లి అన్నారు. మరోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.

## ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు



నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్దిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.." వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారధ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పని దినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశాం. ఈ ఏడాది 10 వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చు". అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని.. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు. సీఎం మాట్లాడుతూ "కేంద్రం అమరావతికి సహకారం అందించింది. వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికల ముందు ఓ మాట ఎన్నికలు అయ్యాక మరో మాట మాట్లాడారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థం అయ్యిందా. అమరావతిని ఆపటం ఎవరి తరమూ కాదు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టటంతో పాటు రైల్వే జోన్ సాధించాం. గూగుల్ డేటా సెంటర్ తో పాటు పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్ వస్తోంది. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతాం. దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం రాయలసీమ. త్వరలోనే రూ.40 వేల కోట్లతో ప్రభుత్వం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్ కు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. సత్యవేడులో హీరో మోటార్స్ సైకిళ్ల తయారీ యూనిట్ ఉంది. తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. ప్రజల మనిషి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే సమస్యల్ని పరిష్కరించారు. తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు, రహదారులు, పీఎంఏవై కోసం నిధులు ఇచ్చారు. దీనికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా ఏపీని తయారు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బంగారం గనులు ఉన్న జొన్నగిరి పేరును చారిత్రక పేరు స్వర్ణ గిరిగా మార్చాం. నిస్వార్థంగా పనిచేసే కూటమి నేతలకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాను. భారత మాతకు వికసిత్ భారత్ - తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర సంకల్పం చేశాం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ అన్ స్టాపబుల్. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## హఠాత్తుగా రోడ్డుపై పడిపోయిన వ్యక్తి

### సిపిఆర్ చేసి కాపాడిన ఇద్దరు నర్సులు

రోడ్డుపై హఠాత్తుగా గుండె పోటు బారిన పడ్డ ఒక వ్యక్తిని ఇద్దరు నర్సులు సీపీఆర్ చేసిన కాపాడారు. ఆ వ్యక్తి ఆపదలో ఉన్న విషయాన్ని గుర్తించిన వెంటనే రన్నింగ్ బస్సులోంచి దూకి మరీ సాయం అందించారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో ఈ ఘటన వెలుగు చూసింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, సినోజ్ అనే వ్యక్తి ఒక్కల్ ప్రాంతంలో లాటరీ షాపు నిర్వహిస్తుంటారు. కారులో వెళుతుండగా ఛాతిలో నొప్పి రావడంతో కారును పక్కన నిలిపి క్షణాల్లో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. అదే రోడ్డుపై బస్సులో వెళుతున్న నర్సు అంజలి బైజు, నర్సింగ్ స్టూడెంట్ ఆర్ద సినోజ్ ఆపదలో ఉన్న విషయాన్ని గమనించారు. ఆలస్యం చేయకుండా రన్నింగ్ బస్సులోంచి దిగిపోయి సినోజ్‌కు సీపీఆర్ చేశారు. ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించే వరకూ సీపీఆర్ కొనసాగించారు. ఆసుపత్రికి చేరుకున్నాక డాక్టర్లు సినోజ్‌కు అత్యవసరంగా యాంజియోఎ÷-లాస్టీ నిర్వహించి ప్రాణాలను కాపాడారు. మరింత మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకునేటప్పటికే సినోజ్ కోలుకుంటున్న లక్షణాలు కనిపించాయని అన్నారు. నర్సులు తక్షణం స్పందించడంతో సినోజ్ ప్రాణాలు నిలిచాయని చెప్పారు. దీంతో, ఆ ఇద్దరిపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది.

## ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

దశలోకి చేరుకుంది. తాజాగా మంగళవారం చివరి 41.6మెగావాట్ల యూనిట్ కమర్షియల్ ఆపరేషన్‌లోకి వచ్చింది. ఈ ప్రాజెక్టులో 56మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120మెగావాట్ల సర్ఫేస్‌సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఇంతకుముందు 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈక్రమంలో ఈప్రాజెక్టు విస్తరణను ఎన్టీపీసీ యాజ మాన్యం చేపట్టింది. 176మెగావాట్ల కంబైన్డ్ సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి తొలిదశ వంద మెగావాట్లు గత మే 2న, రెండో దశ 34.4 మెగావాట్లు మే29న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. తాజాగా మిగిలిన 41.6 మెగావాట్లు మంగళవారం నుంచి అందు బాటులోకి వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 90,899మెగావాట్లకు, వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 89,819 మెగావాట్లకు పెరిగింది. రామగుండం ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నెలకొ ల్పిన 156 మెగావాట్ల ఎ÷-లోటింగ్ సౌర విద్యుత్‌కేంద్రం దక్షిణాదిలోనే అతిపెద్దదిగా గుర్తింపు పొందింది.

## మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

తొలగించనున్నారు. 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచంద్రరావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటి నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్ మొదలైన అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లకు బులెట్ ప్రూఫ్ వాహనాలను తీసివేశారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తీసివేసింది పోలీస్ శాఖ. పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీసు అధికారులకు ఉన్న గన్ మెన్‌ల సంఖ్య తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చాలావరకు వన్ ప్లస్ వన్ గన్ మెన్ లకే పరిమితం చేసింది. నక్సల్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదా కానుంది.

## ఇప్పట్లో పెట్రో ధరలను తగ్గించలేం

మొదటిపేజీ తరువాయి..

ఇందుకు కారణమన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'పెట్రో ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి రెండు నెలల ముందే ముడి చమురును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కొనుగోలు చేస్తాయి. రెండు నెలల ముందు నుంచి ఈ పక్రియ మొదలవుతుంది. అంటే ఇప్పుడు ప్రాసెస్ చేస్తున్న ముడి చమురు ఏప్రిల్ లేదా మే నెలలో కొన్నది. అప్పట్లో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు చాలా అధికంగా ఉన్నాయి. అమెరికా- ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరాక ముడిచమురు ధరలు దిగొచ్చాయని హర్దీప్ సింగ్ పురి వివరించారు. దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఎప్పుడు తగ్గిస్తారు? అని విలేకరులు ప్రశ్నించగా.. రాబోయే కొన్ని వారాల పాటు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు అది సమంజసమైన ప్రశ్న అవుతుందంటూ పురీ పేర్కొన్నారు.

## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## అక్కినాపురం తండాలో చిరుత కలకలం..

- కాలి ముద్రలు, చెట్టు ఎక్కిన ఆనవాళ్లు



సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 02 2026: మండల పరిధిలోని వినోబానగర్ బీట్‌లోని అక్కినాపురం తండా గ్రామ శివారు రాజారావుపేట సెక్షన్‌లో చిరుతపులి సంచరించినట్లు అనుమానాలు వ్యక్తమవడంతో గ్రామస్థుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. గురువారం ఉదయం అక్కినాపురంతండాకు చెందిన ఓ రైతు తన వ్యవసాయ పొలాన్ని పరిశీలించేందుకు వెళ్లగా, పొలంలో పెద్ద జంతువుకు చెందిన కాలి ముద్రలు కనిపించాయి. వాటిని గమనించిన రైతు వెంటనే గ్రామానికి చేరుకుని స్థానికులకు సమాచారం అందించడంతో పాటు అటవీశాఖ అధికారులకు కూడా సమాచారం ఇచ్చాడు.

సమాచారం అందుకున్న కొత్తగూడెం అటవీ డివిజన్ పరిధిలోని జూలూరుపాడు రేంజ్ ఎఫ్‌ఆర్‌వో తేజస్వి ఆదేశాల మేరకు వినోబానగర్ బీట్ ఆఫీసర్ బి. బాలాజీ గ్రామ పెద్దలు,రైతులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టారు. పొలంలో కనిపించిన కాలి ముద్రలను పరిశీలించిన అధికారులు, సమీపంలోని ఓ చెట్టుపై జంతువు ఎక్కిన ఆనవాళ్లను కూడా గుర్తించారు. ఈ ఆనవాళ్ల ఆధారంగా చిరుతపులి సంచరించి ఉండే అవకాశముందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

అనంతరం అటవీశాఖ అధికారులు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అడవి సమీపంలోని పొలాలకు ఒంటరిగా వెళ్లరాదని, చిన్నారులు, పశువుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎఫ్‌ఆర్‌వో తేజస్వి మాట్లాడుతూ, సంబంధిత ప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఎక్కడైనా చిరుత కనిపించినా, కాలి ముద్రలు లేదా ఇతర అనుమానాస్పద ఆనవాళ్లు గుర్తించినా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వదంతులను నమ్మకుండా అధికారులకు సహకరించాలని సూచించారు.

చిరుత సంచార సమాచారం నేపథ్యంలో అక్కినాపురం తండా, వినోబానగర్ బీట్ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండగా, అటవీశాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో గ్రామ పెద్ద ధరావత్ బాబు,మాజీ సర్పంచ్ గుగులోతు ప్రసాద్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రూ. 1.50 కోట్లతో నిర్మిస్తున్న కొత్తపల్లి బ్రిడ్జి ని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- చిరకాల వాంఛను నెరవేర్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల కృతజ్ఞతలు
- ఏ నాయకుడు చేయని పనులు చేయడమే నా ప్రధాన లక్ష్యం



సి కె న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల మారుమూల ప్రాంతం కొత్తపల్లి గ్రామస్తుల చిరకాల వాంఛగా ఉన్న బ్రిడ్జి సమస్యను స్వాతంత్రం వచ్చిన తర్వాత బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీర్చారు. ఈ సందర్భంగా రూ. 1.50 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి పరిశీలించారు. గ్రామస్తులు డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయిన మా గ్రామానికి మాత్రం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషి ఫలితంగా ఈరోజు స్వాతంత్ర్యం వచ్చిందని తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారు.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఎందరో ఎమ్మెల్యేలు వచ్చిన తీర్చని కొత్తపల్లి గ్రామస్తుల కష్టాన్ని తీర్చడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎవరు చేయని పనులను, కష్టాలను తీర్చడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## స్టోరీ

జులై 02 (సీ కే న్యూస్) చేగుంట

కొండపై నిలబడి
సముద్రాన్ని చూసేవాడికి,,,
అలలు మాత్రమే కనిపిస్తాయి,
కానీ ఆ అలలతో పోరాడినవాడికే వాటి బలం తెలుస్తుంది,
అలాగే, మన జీవితాన్ని చూసేవాళ్లకు మన నవ్వు మాత్రమే కనిపిస్తుంది,,,
ఆ నవ్వు వెనుక దాచిన కన్నీళ్లు
ఆ చిరునవ్వు కోసం చేసిన పోరాటం,,,
ఆ బాధను మేసిన మనసుకే తెలుసు,

సికె న్యూస్ చేగుంట జర్నలిస్ట్,

## సోనాల మండల్ లో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం

- రేవంత్ అన్న సర్కార్ రైతు భరోసా
- కష్టాల సుడిగుండంలో అన్నదాతకు కొండంత అండ
- పాత అప్పుల కొండలను ఎదుర్కొంటూనే రైతన్న చేతికి పెట్టుబడి సాయం
- ఆదిలాబాద్ జిల్లాలో 87,419 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 95.64 కోట్లు జమ
- అన్నదాతలకు రైతు భరోసా ఆసరా
- మట్టిని నమ్ముకుని, ఆకాశం వైపు చూస్తూ, చెమటను రక్తంగా మార్చి దేశానికి అన్నం పెట్టే రైతన్న ముఖంలో రైతు భరోసా అంటే ఒక ధైర్యం.



సి కె న్యూస్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మిగిల్చిన వేల కోట్ల అప్పుల గుట్టలు, ఖజానాలో నిధుల కొరత, ఆర్థిక ఇబ్బందులు,ఇలా ఎన్ని కష్టాలు ఎదురైనా, వాటన్నింటినీ ఎదుర్కొంటూ 'రేవంత్ అన్న సర్కార్' అన్నదాతకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తోందని

రైతు భరోసా వానాకాలం 2026 కింద ఆదిలాబాద్ జిల్లాలోని వేలాది మంది రైతుల ఖాతాల్లోకి నిధులు చేరడంతో జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాలు వ్యక్తమవుతున్నాయని

ఇది అద్భుతమైన ప్రజా నిర్ణయంఅని

అప్పుల సుడిగుండంలో ఆపద్బాంధవుడు రేవంతన్న అని

గత పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన మాట వాస్తవం. ప్రతి అడుగులోనూ ఆర్థిక అడ్డంకులు సృష్టిస్తున్నా, రేవంత్ అన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతన్న సంక్షేమమే పరమావధిగా మొదటగా 2 లక్షల వరకు రుణమాఫీ చేసి అడుగులు వేసింది. ఖజానా ఖాళీగా ఉన్నా పర్వాలేదు, నా రైతన్న జేబు ఖాళీగా ఉండకూడదులి లిఅనే సంకల్పంతో, అప్పుల అడ్డంకులను బద్దలు కొడుతూ వానాకాలం పంట పెట్టుబడి సాయాన్ని నేరుగా రైతుల ఖాతాల్లోకి పంపింది. ఇది కేవలం ప్రభుత్వ సాయం కాదు, ఒక అన్నగా రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ప్రజలకు అందించిన ఆత్మీయ భరోసా అని తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతన్నలు ఆనందంలో మునిగారని

87,419 మందిరైతుల ఖాతాల్లోకి చేరిన నిధులు, రూ. 95,64,35,610 (తొంభై ఐదు కోట్ల అరవై నాలుగు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల పది రూపాయలు)నిధులు జమ అయ్యాయని అన్నారు.

ఒకప్పుడు సాగు మొదలవుతుందంటే వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగలేక, అప్పు పుట్టక రైతన్నలు పడిన క్షోభ అంతా ఇంతా కాదు. కానీ ఈరోజు, రేవంత్ అన్న సర్కార్ పుణ్యమా అని, జొన్న పంట కొనుగోలు చేసి లక్షల రూపాయలు అన్నదాత ఖాతాలో వేసింది.రైతు భరోసా సాగు సమయానికి ముందే బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అయ్యాయి. ఫోన్‌కు వచ్చిన మెసేజ్ చూసుకుని, మట్టి తల్లిని నమ్ముకున్న ఆదిలాబాద్ అన్నదాతల కళ్లల్లో ఆనంద బాష్పాలు రాలాయి. దళారీల దోపిడీ లేదు,ఆఫీసుల చుట్టూ తిరిగే తిప్పలు లేవు,రైతన్న గుండె ల నిండా వ్యవసాయ సాగుకు రైతు భరోసా తో ధీమా నిండిందని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో మండల్ కన్వీనర్ గాజుల పోతన్న,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనీష్,నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు జంగాల భోజన్న,డీసీసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి,హరిసింగ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న,చింతల్బోరి సర్పంచ్ శ్రీరామ్,సీనియర్ నాయకులు గుడాల శేఖర్,గంగారెడ్డి ,బాశెట్టి సుదర్శన్,రాంచందర్,కాకాజి,పరుశు రాం,మహమూద్,శ్రీనివాస్,భీంరావ్ పాటిల్,చందు,ముండే శ్రీధర్,సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

## బోథ్‌లో ఘనంగా రైతు భరోసా సంబరాలు



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు పక్షపాతి -- ఆడే గజేందర్
- 9 రోజుల్లో 9000 వేల కోట్లు రైతు భరోసా విడుదల

సి కె న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాల సందర్భంగా బోథ్ పట్టణంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు

ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు, కందుల విత్తనాలు, సోయాబీన్ విత్తనాలు అందించడంతో పాటు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, స్ప్రేయర్లు, ఉద్యానవన పథకాల ద్వారా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు అంతేకాకుండా రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయడం, రైతు రుణమాఫీ అమలు చేయడం, రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ దాస్ మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజు రెడ్డి,మాజీ డైరెక్టర్ అబ్రార్,ఆత్మ డైరెక్టర్లు అబుద్, రహీమొద్దీన్, కుచ్లపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి,సీనియర్ నాయకులు మొహమ్మద్,హసీబ్,ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్, అచ్యుతానంద రెడ్డి, బీరం రవి,గడ్డల నారాయణ,భీమా భూచన్న,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,జగన్,షేక్ షకీర్,మారుతి తదితరులు ఉన్నారు

## 4 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ... జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



- 2.98 లక్షల మంది రైతులకు రైతు భరోసా జమ
- నియోజకవర్గాల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు.

ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ.14.69 కోట్లు, పాలేరు నియోజక వర్గంలో 71,029 మంది రైతులకు రూ.58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ.62.19 కోట్లు, మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ.66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ.53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ.73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు.

రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయ సంక్షేమ పథకాలు రైతులు సద్వినియోగ పరుచుకోండి....



సి కె న్యూస్ సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్

సోనాల మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదుక లో కపాస్ క్రాంతి పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా రైతులకు 100% సబ్సిడీతో ఉచిత పత్తి గింజలతో పాటు, (హెచ్, డి, పీ, ఎస్) మరియు క్లోజర్ స్పేసింగ్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేయాలని వివరించారు.. ఈ కంపెనీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవ గారు మాట్లాడుతూ రైతులు ఉచిత పత్తి గింజలు తీసుకెళ్లాలని, వ్యవసాయ శాఖ ద్వారా వచ్చినటువంటి సౌకర్యాలు వినియోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, ఘన్పూర్ సర్పంచ్ మాధవి .రమాదేవి భీం రావు,ఏఈఓ ఉమ, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కోట ( కె) ఉప సర్పంచ్ మాధవ్, ప్రకాష్, గజ్జు,పవన్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్ -- రిమాండ్

- 100 శాతం ఆస్తి రికవరీ చేసిన బోథ్ పోలీసులు
- మద్యం మత్తులో జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన నిందితులు : బోథ్ సీఐ డి. గురుస్వామి



సి కె న్యూస్ గత నెల 28వ తేదీన బోథ్ మండల కేంద్రానికి చెందిన షేక్ ముబినా ఆలం తన ఇంటికి తాళం వేసి ఉదయం దుకాణానికి వెళ్లి రాత్రి తిరిగి వచ్చేసరికి ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించి బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై వి. పురుషోత్తం ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి, సాంకేతిక ఆధారాలు మరియు ఇతర సమాచారం ఆధారంగా దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను గుర్తించి ఈరోజు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అరెస్టయిన నిందితులు:

1. ఇప్ప పరమేశ్వర్ (23), సాయినగర్
2. ద్యారంగ పోశెట్టి (35), సాయినగర్, బోథ్ మండలం

నిందితుల వద్ద నుంచి దొంగిలించబడిన రూ.3,000 నగదును స్వాధీనం చేసుకుని 100 శాతం రికవరీ చేసినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితులు మద్యం మత్తుకు బానిసలై, జల్సాలకు డబ్బు సమకూర్చుకునేందుకు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైందన్నారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో బోత్ ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఇతర పంటల కంటే రైతులకు పామాయిలు పంట ఆదాయం ఎక్కువ
- చిన్న, సన్నకారు రైతులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం
- ఏన్కూర్ మండలంలో అయిల్ పామ్ తోటలను సందర్శించి, సాగు ప్రక్రియ విధానం పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏన్కూర్ :** వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.

గురువారం ఏన్కూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతు కాటా హరినాథ్‌బాబు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో తిరుగుతూ ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), అంతర పంటల సాగు, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుతో మాట్లాడిన కలెక్టర్ పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, ప్రభుత్వ సబ్సిడీలు, దిగుబడి, మార్కెటింగ్, రైతులకు లభిస్తున్న ధరలు, అంతర పంటల ద్వారా వస్తున్న అదనపు ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటకు ప్రారంభ దశలో ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ సబ్సిడీ రూపంలో సహకారం అందిస్తోందని, పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇతర సంప్రదాయ పంటలతో పోలిస్తే సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు లాభాలు అధికంగా ఉంటాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంటపై ఆకాల వర్షాలు, రాళ్ల వానలు, చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని, కోతులు, అడవి పందుల వంటి జంతువుల వల్ల కూడా పెద్దగా నష్టం ఉండదని వివరించారు. మందుల వినియోగం, నిర్వహణ వ్యయం కూడా ఇతర పంటలతో పోలిస్తే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ప్రస్తుతం దిగుబడి ప్రారంభమైందని, వారి విజయాన్ని చూసి ఇతర రైతులు కూడా ఈ పంట సాగు వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వరి, పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపడితే రైతులకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని తెలిపారు. నాల్గవ సంవత్సరం నుంచి ప్రతి ఎకరాకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. తొలి నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకుని అదనపు ఆదాయం కూడా పొందవచ్చని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరకు అందజేస్తోందని తెలిపారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని, కొణిజెర్ల మండలంలో ఏర్పాటు చేసిన కొత్త ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం టన్ను ధర సుమారు రూ.23 వేల వరకు ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మొక్కలు నాటడం, డ్రిప్ ఏర్పాటు, సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు.. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

- రైతులకు అవసరమైన మేరకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి
- యూరియా యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేస్తున్న రైతులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 691.13 మెట్రిక్ టన్నులు (15,359 బస్తాలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 920.02 మెట్రిక్ టన్నులు (20,445 బస్తాలు), మార్క్ ఫెడ్ ఖమ్మం వద్ద 7,656.16 మెట్రిక్ టన్నులు (1,70,137 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991.51 మెట్రిక్ టన్నులు (22,034 బస్తాలు), కమీషనర్ రిజర్వ్ పూల్ (సీఆర్‌పీ)లో 6,898.05 మెట్రిక్ టన్నులు (1,53,290 బస్తాలు) నిల్వ ఉన్నాయని తెలిపారు.

2026 జూలై 2 నాటికి జిల్లాలో మొత్తం 17,156.88 మెట్రిక్ టన్నుల యూరియా (3,81,264 బస్తాలు) అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు యూరియా యాప్ ద్వారా 56,926 మంది రైతులు 1,80,738 బస్తాలను బుక్ చేసుకొని, 1,60,316 బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని వివరించారు.

రైతు సోదరులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

ప్రతి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని, రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి,

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**జూలై 02 (సీ కే న్యూస్) చేగుంట (నార్సింగి)**

ప్రజలకు నిరంతరం పోలీసు సేవలు అందించడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అధికారులను ఆదేశించారు. గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, వాటి పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐ సృజనకు సూచించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ప్రధాన కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ఇతర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ తనిఖీలో రామాయంపేట్ సీఐ సైదా, ఎస్ఐ సృజనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- బీఎల్ఓ లు ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలి
- పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలి
- వైరా పట్టణం, పల్లిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, వైరా :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి వివరాన్ని అత్యంత బాధ్యతతో నమోదు చేయాలని సూచించారు.

గురువారం వైరా పట్టణంతో పాటు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న విధానం, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.

ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారాలు పంపిణీ చేసే సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలు, అపోహలను నివృత్తి చేసి, అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేదా అపోహలకు తావులేకుండా చైతన్యం కల్పించడం బీఎల్‌ఓల ముఖ్య బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, సూపర్వైజర్లు, బీఎల్‌ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ నూతన కమిటీ ,





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

ఖమ్మం డివిజన్ దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్ సమత ఈవో రామకోటేశ్వరరావు ఆలయ పూజారి శ్రీనివాసచార్యులు మరియు గోపిచార్యులు ఆలయ నిర్వహకులు నాగార్జున వీరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది .

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినవారు

చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి గారు చింతకాని మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాడిపల్లి భాస్కర్ గౌడ్ గారు చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర్ రావు గారు చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్

మరియు కూరపాటి కిషోర్ బందెల నాగార్జున కొప్పుల గోవిందరావు చింతకాని ఇన్చార్జి వంగూరు రమేష్ బండి సుభద్ర చింతకానిమాజీ సర్పంచ్ ఎండపల్లి గోపి గారు జగన్నాధపురం సర్పంచ్ రమేష్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రగతి మరియు హరీష్

చింతకాని మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె దస్తగిరి నామవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం. పోట్ల నాగేశ్వరరావు బండి శ్రీనివాసరావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి....

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కొణిజెర్ల మండలం పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, కొణిజర్ల :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ, పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగించాలని, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గ్రామ గ్రామాన గో-టు విలేజ్ కార్యక్రమం

- సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ



**సూర్యాపేట సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ

సూర్యాపేట జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ

హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, మండల ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ల యొక్క ఆదేశానుసారం.

గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలంలో కాల్వపల్లి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు అధ్యక్షునిగా గోపాలదాసు అనిల్ ను నియమించడం, గద్దె నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని తెలుపుతూ, గో టు విలేజ్ ముఖ్య ఉద్దేశం విద్యను, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రామ గ్రామాన ఉన్నటువంటి విద్యార్థుల డ్రాప్ అవుట్ ను, నివారించి అందరూ చదువుకునే విధంగా ప్రోత్సహించడం, వర్గీకరణ ఫలాలను అందరికి సమానంగా అందేటట్లు చూడడం, జాతిని విద్య, ఉద్యోగ, వ్యాపారం, రాజకీయంగా అని రంగాలలో ముందు ఉండే విధంగా ప్రోత్సహించడం అలాగే ఎమ్మార్పీఎస్ స్థాపించబడి జూలై7 నా 32 ఆవిర్భావ దినోత్సవం ఊరు వాడన ఒక పండగల ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఎంఎస్పీ మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, మండల ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, జై భీమ్ కమిటీ నకిరేకంటి రవి, లు పాల్గొనగా కాల్వపల్లి గ్రామ కమిటీ గొపాలదాసు శ్రీను ఉపాధ్యక్షుడు, గొపాలదాసు నాగార్జున అధికార ప్రతినిధి,గౌరవ అధ్యక్షులు కొండమీది అంజయ్య, ప్రధాన కార్యదర్శి గొపాలదాసు నాగరాజు, సహాయ కార్యదర్శి సంద్రపంగు వెంకన్న, కొషాదికారి గోపాల్ దాసు గురునాథం లను కమిటీ సభ్యులుగా గొపాలదాసు లక్ష్మయ్య,సంద్రపంగు శ్రీను, గొపాలదాసు సైదులు, సంద్రపంగు నరేష్,గొపాలదాసు శివయ,సంద్రపంగు పుల్లయ్య, సంద్రపంగు శ్రీను,సంద్రపంగు మహేష్,గొపాలదాసు మధు,గొపాలదాసు చిన్న వెంకన్న, కొండమీది జ్యోతి బాబు, సంద్రపంగు సత్యం,మిసాల యేసు రత్నం,కొండమీద కోటయ్య, సంద్రపంగు రాములు, మీసాల కనకయ్య, గొపాలదాసు గోపయ్య,గొపాలదాసు అంజయ్య, సంద్రపంగు జయరాజ్, సంద్రపంగు కొటేషు,అమరవరపు నరేష్, అమరవరపు శ్రీను, గొపాలదాసు నవీన్,గొపాలదాసు గణేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

## సర్ కార్యక్రమమును విజయవంతం చేయండి

బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఓ నరేందర్ నాయక్ సందీప్ నాయక్



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమమును విజయవంతం చెయ్యండి అని గార కుంట తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ బిఎల్వోలు నరేందర్ నాయక్ సందీప్ నాయక్ అన్నారు గ్రామపంచాయతీ లో గ్రామ బి ఎల్ ఓ గుగులోతు కవిత అంగన్వాడి టీచర్ మరియు స్థానిక బి ఎల్ ఓ 191 బూత్ లోని ఓటర్లను కలిసి ఎస్ ఐ ఆర్ పత్రాలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ బి ఎల్ ఎ గుగులోతు నరేందర్ నాయక్ సందీప్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఎస్ ఐ ఆర్ సర్వేలో ఓటు నమోదు చేసుకోవాలని ఏ విధమైన అనుమానం అవగాహనం లేకపోయినా తమ సంప్రదించాలని గ్రామంలో ఎవరికైనా రెండు చోట్ల ఓట్లు ఉంటే ఒకచోట తొలగింపు చేసి ఒక చోటనే ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు అన్నారు బిఎస్ పార్టీ తరపున మేము మీకు అండగా ఉంటామని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ టీచర్ బి ఎల్ ఓ కవిత బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కళ్యాణి సత్యనారాయణ చారి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## జగన్నాధపురం లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ßÀX=) ప్రక్రియ..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ßÀX=) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున సూచించారు.

ఈ సందర్భంగా జగన్నాధపురం గ్రామంలో దీూాలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించారు.ముఖ్యంగా ఓటర్ల పేర్లు తొలగించబడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ,అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో.. జగన్నాధపురం గ్రామంలోని పలువురు నివాసాలకు వెళ్లి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ßÀX=)కు సంబంధించిన ఫారాన్ని అందజేసి, ఓటు హక్కు పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో..గ్రామ దీ ా ా చామర్తి కృష్ణమాచారి, కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, కాశీమల శ్రీను, కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం

**ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ దివాకర్**



**సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 03 2026:** వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు పలు రకాల రాయితీలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర్ (ఐఏఎస్) తెలిపారు. గురువారం ఏన్కూరు మండలంలోని గార్లఓడ్డు గ్రామంలో రైతు కట్టా హరినాథ్ బాబు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు విధానం, నిర్వహణ, దిగుబడి, ఆదాయం తదితర అంశాలపై రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మొక్కల సరఫరా, నిర్వహణ ఖర్చులు, నాలుగేళ్ల పాటు నిర్వహణ రాయితీ, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం, అంతర పంటల సాగుకు అవసరమైన సహాయాన్ని అందిస్తోందన్నారు. ఈ అవకాశాలను రైతులు వినియోగించుకొని ఆయిల్ ఫామ్ సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు.

రైతు కట్టా హరినాథ్ బాబు మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందుతున్నానని తెలిపారు. ఎకరానికి సుమారు రూ.80 వేల వరకు నికర ఆదాయం వస్తోందని, తనకు ఉన్న 10 ఎకరాల్లో సాగు ద్వారా ఏటా దాదాపు రూ.8 లక్షల ఆదాయం లభిస్తోందన్నారు. దీంతో ప్రతి నెలా జీతంలా ఆదాయం వస్తోందని తన అనుభవాన్ని కలెక్టర్‌కు వివరించారు.

ఉద్యాన శాఖ అధికారి ఆకుల వేణు మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలతో పాటు కోకో, వక్క, కూరగాయలు వంటి అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై వివరించారు. రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు మరింతగా ప్రోత్సహించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏన్కూరు తహసీల్దార్ శేషగిరిరావు, గోద్రెజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- వైరా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం
- విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక విద్యకు అనుగుణంగా అన్ని వసతుల కల్పన
- వైరా నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ వైరా :**రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.

గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా వైరా పట్టణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల నమూనా మ్యాపులు, పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌలిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. సామర్థ్యం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా వాతావరణాన్ని ఈ గురుకులాలు అందిస్తాయని అన్నారు.

నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వైరా తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ అమలులో జాప్యం తగదు



**ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి**
**టీఎస్ యూటీఎఫ్ డిమాండ్**

**సికె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 03 2026:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన రెండో పీఆర్సీని ఇకపై మరింత ఆలస్యం చేయకుండా అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఏన్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

2023 జూలై నుంచి అమల్లోకి రావాల్సిన వేతన సవరణపై ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదికను స్వీకరించి, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతోకాలంగా కొత్త వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు పాఠశాలల విలీనం లేదా సంఖ్య తగ్గింపు దిశగా ఆలోచించడం సరైన విధానం కాదన్నారు. ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆరోగ్య సేవలు సమర్థంగా అందేలా హెల్త్ కార్డుల అమలుకు అవసరమైన మార్గదర్శకాలు రూపొందించి వెంటనే అమలు చేయాలని కోరారు.

అలాగే 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పదవీ విరమణ ప్రయోజనాలను త్వరితగతిన విడుదల చేయాలని అన్నారు.

ఇప్పటికీ చెల్లించాల్సి ఉన్న బిల్లులు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్లు, పీఈటీల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, యూఆర్ఎస్, సీఆర్టీలకు సంబంధించిన సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి. రామ్‌చంద్, ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షురాలు వి. శ్రీదేవి, కోశాధికారి బి. నరసింహారావు, సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్రావు, మండల నాయకులు బి. రవికుమార్, జి. శైలజ, ఏ. కృష్ణ, బి. లక్ష్మితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి కీలక నిర్ణయం.. గ్రామ సమాఖ్య భవనం, వర్క్‌షెడ్ నిర్మాణానికి స్థలం కేటాయింపు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గ్రామపంచాయతీలో మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడింది. గ్రామంలో ఉన్న మూడు గ్రామ సమాఖ్యలు, 110 స్వయం సహాయక సంఘాలు, సుమారు 1,200 మంది సభ్యులు ఇప్పటివరకు తమ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక కార్యాలయం లేదా వేదిక లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ప్రత్యేక తీర్మానం చేసి, గ్రామ సమాఖ్య సమావేశ భవనం మరియు మహిళల నైపుణ్యాభివృద్ధి కోసం వర్క్‌షెడ్ నిర్మాణానికి సరిపడా స్థలాన్ని ఎస్ఎస్పి క్వార్టర్స్ లో కేటాయించారు.లి ఈ మేరకు గ్రామపంచాయతీ తీర్మాన ప్రతులను చందమామ గ్రామ సమాఖ్య ప్రతినిధులకు అందజేశారు. ఈ వర్క్‌షెడ్‌లో మహిళలకు టైలరింగ్, యూనిఫాం స్టిచింగ్, బ్యూటీషియన్ శిక్షణ, జ్యూట్ బ్యాగుల తయారీ, పిండి వంటలు, చేతివృత్తులు వంటి ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు గ్రామంలోనే నిర్వహించేందుకు అవకాశం కలగనుంది. దీంతో శిక్షణ కోసం ఖమ్మం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మహిళలు నైపుణ్యాలు పెంపొందించుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయగలరని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ సమాఖ్య భవనం ఏర్పాటుతో 110 సంఘాల 1,200 మంది సభ్యులు సమావేశాలు, శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు ఒకే వేదికపై నిర్వహించుకునే సౌకర్యం కలగనుంది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు సర్పంచ్ నారగాని రాంబాయికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని రాంబాయి, ఉపసర్పంచ్ అంబటి శరత్, గ్రామ కార్యదర్శి చిరంజీవి, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బీ జాన్ బీ, సీసీ భాస్కరరావు, గ్రామ సమాఖ్య సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో నూతన వివో బిల్డింగ్, స్త్రీ శక్తి భవన్ నిర్మాణానికి తీర్మానం.. గ్రామ సమైక్య కృతజ్ఞతలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని: చింతకాని మండలంలోని సీతంపేట గ్రామ పంచాయతీ పరిధిలో నూతన వివో (ఖూ) బిల్డింగ్ మరియు స్త్రీ శక్తి భవన్ నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానం ఆమోదించడం పట్ల దుర్గాబాయి దేశముఖ్ గ్రామ సమైక్య ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి, ఉప సర్పంచ్ జాల రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు దుర్గాబాయి దేశముఖ్ గ్రామ సమైక్య తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల నిర్వహణకు నూతన భవనాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని సమైక్య సభ్యులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఈ నిర్ణయం తీసుకున్న గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని వారు అభినందించారు.

## హరీష్ రావు అరెస్టును ఖండించిన బీఆర్ఎస్ నాయకురాలు భానోత్ మనీషా మదన్ లాల్



**సి కే న్యూస్ ప్రతినిధి వైరా జులై 03 2026:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు అరెస్టును వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు భానోత్ మనీషా మదన్ లాల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులే బహిరంగ చర్చకు సవాల్ విసిరారని, ఆ సవాల్‌ను స్వీకరిస్తూ బీఆర్ఎస్ ముందుగానే చర్చకు సిద్ధమని ప్రకటించిందన్నారు.
ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వినియోగించడం మానుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల సొమ్ము ఎలా ఖర్చవుతోంది, ప్రభుత్వ నిర్ణయాలపై వివరణ కోరడం ప్రతిపక్షం బాధ్యత అని పేర్కొన్నారు.
ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు వెళ్లిన హరీష్ రావును అరెస్టు చేయడం దురదృష్టకరమని ఆమె విమర్శించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పోలీసులను అడ్డం పెట్టుకోకుండా బహిరంగ చర్చకు వచ్చి ఆధారాలతో సమాధానం చెప్పాలని కోరారు.
చేతకాని సవాళ్లు విసరడం ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రులు, నాయకులకు అలవాటుగా మారిందని భానోత్ మనీషా మదన్ లాల్ ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను ప్రభుత్వం కాపాడాలని, ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## సామినేని రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని మండలం టిఆర్ఎస్ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పాతర్ల పాడు గ్రామంలో కామ్రేడ్ సామినేని రామారావు విగ్రహావిష్కరణ జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని టిఆర్ఎస్ నాయకులు పాల్గొని పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ కమిటీ సభ్యులు మంకెన రమేష్ సీనియర్ నాయకులు జుఖిఎం డైరెక్టర్ వంకాయలపాటి వెంకట లచ్చయ్య పొద్దుటూరు మాజీ సర్పంచ్ పెండ్యాల పుల్లయ్య మండలనాయకులు బొడ్డు వెంకట రామారావు స్వామినేని అప్పారావు మండే పూ డి కృష్ణ ప్రసాద్ పాపినేని రంగారావు మాజీ సర్పంచ్ తుడుం రాజేష్ నన్నక న రసింహారావు అశీబటి వెంకటి తుమ్మలపల్లి శ్రీనివాసరావు సుందర్ రావు ఉసికెల తిరుపతిరావు తుడుము పుల్లయ్య తదితరులు పాల్గొన్నారుం

## వీబీజీఆర్‌జీ చట్టం వద్దు.. ఉపాధి హామీ చట్టాన్నే కొనసాగించాలి

- వ్యవసాయ కార్మిక, రైతు, సీఐటీయూ సంఘాల డిమాండ్



**సి కే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 03 2026:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని భావిస్తున్న వీబీజీఆర్‌జీ చట్టాన్ని అమలు చేయకుండా, ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నే కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యుడు డి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువస్తోందని విమర్శించారు. కొత్త చట్టంలో పనిదినాలు పెంచుతామని చెబుతున్నప్పటికీ, నిధుల కేటాయింపులో కేంద్రం తన బాధ్యతను తగ్గించుకుంటోందని పేర్కొన్నారు. గతంలో ఎక్కువ శాతం నిధులు కేంద్రం భరించగా, ఇప్పుడు రాష్ట్రాలపై అదనపు భారం మోపుతున్నట్లు తెలిపారు.
వ్యవసాయ పనుల సీజన్‌లో ఉపాధి పనులకు పరిమితులు విధించడం, కనీస వేతనాలపై స్పష్టత లేకపోవడం, పని ప్రదేశంలో ఉదయం--సాయంత్రం ఫోటోలు అప్‌లోడ్ చేసినప్పుడే వేతనం చెల్లించే నిబంధనలు కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తాయని అన్నారు. అలాగే గ్రామపంచాయతీల అధికారాలు తగ్గిపోవడంతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ల ఉపాధికీ ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
కూలీల హక్కులకు విఘాతం కలిగించే ఈ చట్టాన్ని అమలు చేస్తే దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లేనిన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్య లక్ష్మ, కట్టర్ గంగరాజు, షేక్ జానీ, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# కాడెద్దుగా మారిన రైతు...!

**భూమిని అమ్మగా భావించి, తన చెమటతో పంటలు పండించి కోట్లాది మంది ఆకలి తీర్చే రైతు జీవితం కష్టాలతోనే సాగుతోంది.**



**సీకే న్యూస్ కొత్తగూడ మండల ప్రతినిధి** కొత్తగూడ భూమిని అమ్మగా భావించి, తన చెమటతో పంటలు పండించి కోట్లాది మంది ఆకలి తీర్చే రైతు జీవితం కష్టాలతోనే సాగుతోంది. అలాంటి హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు పెనక ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం, నాలుగు రోజుల క్రితం విద్యుత్ ఘాతానికి గురై తన జంట కాడెద్దుల్లో ఒకటి మృతి చెందింది. వ్యవసాయానికి ప్రధాన ఆధారమైన ఎద్దును కోల్పోవడంతో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఖరీఫ్ సాగు పనులు ఆగిపోతే ఏడాది శ్రమ వృథా అవుతుందనే ఆందోళన ఒకవైపు, కొత్త కాడెద్దు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేకపోవడం మరోవైపు అతడిని తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. ట్రాక్టర్‌తో పొలం దున్నించుకునేందుకు అవసరమైన డబ్బులు లేకపోవడంతో పాటు ఇతర రైతుల వద్ద నుంచి కాడెద్దులు కూడా అందుబాటులో లేకపోయాయి. దీంతో పంటను వదులుకోవడానికి మనసు ఒప్పుకోని రైతు, ఒకవైపు మిగిలిన కాడెద్దును నాగలికి కట్టి, మరోవైపు తానే కాడెద్దుగా మారి నాగలిని భుజాన మోస్తూ పొలాన్ని దున్నాడు. శరీరం అలసిపోయినా, చెమటలు కారుతున్నా పంటపై ఉన్న ఆశతో సాగు పనులు కొనసాగించాడు. రైతు నాగలి లాగుతున్న దృశ్యాలను చూసిన గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఇంత దయనీయ పరిస్థితుల్లో వ్యవసాయం చేయాల్సి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదంలో ఎద్దును కోల్పోయిన రైతుకు ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించడంతో పాటు ప్రత్యామ్నాయంగా కాడెద్దు లేదా అవసరమైన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు."

## గద్వాల్ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నియంత్రణపై ప్రత్యేక తనిఖీలు

**గద్వాల్ పట్టణాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జయలక్ష్మి నర్సింహులు యాదవ్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని వ్యాపార సంస్థల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈ సందర్భంగా దుకాణదారులకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలియజేశారు. వ్యాపారులు మరియు ప్రజలు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్ర సంచులు, జూట్ బ్యాగులు, కాగితపు సంచులు వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. తనిఖీల సమయంలో షాపు షాపుగా పరిశీలించి, నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, ప్లాస్టిక్ రహిత గద్వాల్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు.
కిరాణా వర్తుకుల వివిధ వ్యాపారస్తులకు
విజ్ఞప్తి మేరకు ప్లాస్టిక్ కవర్లు నిషేధం అమలు చేస్తాం
ఈ కార్యక్రమంలో. కౌన్సిలర్ శేఖర్ మున్సిపల్ కమిషనర్ సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, తెలంగాణ ప్రభుత్వ స్వచ్ఛ తెలంగాణ లక్ష్యాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## భట్టి విక్రమార్కపై బృందా కారత్ తీవ్ర విమర్శలు.

- పాతర్లపాడు కామ్రేడ్ సామినేని రామారావు విగ్రహావిష్కరణ సభలో ప్రసంగం
- కామ్రేడ్ రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** కామ్రేడ్ రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కారత్ డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎనిమిది నెలలు గడిచినా ఒక్క నిందితుడిని కూడా అరెస్ట్ చేయకపోవడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమని ఆమె విమర్శించారు.రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్న బృందా కారత్, న్యాయం కోసం ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
అక్టోబర్ 31న పార్టీ కార్యకర్త కామ్రేడ్ రామారావు హత్యకు గురయ్యారని గుర్తుచేసిన ఆమె, ఎనిమిది నెలలు గడిచినా దర్యాప్తులో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని ఆరోపించారు.
ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో పాటు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజల భద్రత, న్యాయం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అధికారంలో ఉన్నవారు బాధ్యత నుంచి తప్పించుకోలేరని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కేసు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చట్టవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాలంటే ఈ కేసులో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని బృందా కారత్ స్పష్టం చేశారు.

## గుడెందొడ్డి రిజర్వాయర్ డిపిఆర్ఓ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే గారు..

- గూడెందొడ్డి గ్రామానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజర్వాయర్ నిర్మాణం
- త్వరలోనే జీవో జారీ చేసి నెట్టెంపాడు గుడ్డెందొడ్డి రిజర్వాయర్ పనులను ప్రారంభిస్తాం...
- గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...
ఈరోజు గద్వాల నియోజకవర్గం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ధరూర్ మండలం పరిధిలో గూడ్డెందొడ్డి రిజర్వాయర్ డిపిఆర్ఓ సర్వేను నిర్మాణం పనులు దక్కించుకున్న కంపెనీ ఇంజనీర్లతో కలిసి ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిగారులి పరిశీలించినట్లు లి తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో తాగు, సాగు నీటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్ల సామర్థ్యం పెంపుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.
దీంతో నియోజకవర్గంలో గుడెందొడ్డి, ర్యాలంపాడు, గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. భాగంగానే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గారు గుడెందొడ్డి రిజర్వాయర్ ను పరిశీలించడం జరిగిందని వివరించారు.
సర్వే దగ్గరకు వచ్చిన గుడెందొడ్డి గ్రామస్తులతో ఎమ్మెల్యే గారు మరియు సర్వే అధికారులు మాట్లాడి వారికున్న కొన్ని అనుమానాలను నివృత్తి చేశారు.
గూడెందొడ్డి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజర్వాయర్ ఆనకట్ట కట్టడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా దిగువన ఉన్న గ్రామానికి నీటి ఊట రాకుండగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయంలో మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచ్ రఘు వర్ధన్ రెడ్డి , అధికారులు నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, కురుమన్న, నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ాౕ= ఎన్యుమరేషన్ ప్రక్రియ కమిటీ సమావేశం.

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీను బాబు. మరియు మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లెల అజయ్.
- కాంగ్రెస్ పార్టీ ాౕ= చింతకాని మండల ఇన్చార్జిగా తిరుపతి యాదయ్య.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఆదేశాల మేరకు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం నివాసంలో (ాౕ=)కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో..మండల ఇన్చార్జిగా తిరుపతి యాదయ్య. మరియు మండలంలోని 10 బూతులుగాను ఒకరి చొప్పున సూపర్వైజర్లుగా కన్నెబోయిన గోపి యాదవ్, పర్చగాని సతీష్, పగడాల రాధాకృష్ణమూర్తి, కుక్కల వెంకటేశ్వర్లు, చెవుల తిరుపతిరావు. వీరిని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నియమించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ాౕ=) ప్రక్రియ ప్రతి అర్హులైన ఓటరికి ఎంతో ముఖ్యమని, ఎవరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి, నిర్ణీత గడువులోపు ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతం చేసి ప్రతి ఓటు హక్కును పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన గద్వాల ఎమ్మెల్యే దంపతులు గార్లు....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డ్రైవర్ పెద్ద నరసింహులు కుమారుని ఎంగేజ్మెంట్ వేడుకలు లిగద్వాల ఎమ్మెల్యే దంపతులు శ్రీమతి డశ్రీ బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి గారు కాబోయే నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీ

**బాయ్స్, గర్ల్స్‌కు ఉపాధి అవకాశం**

**ఆకర్షణీయమైన వేతనంతో వెంటనే నియామకాలు**

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., గారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలోని పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు బాయ్స్ మరియు గర్ల్స్ కు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

పెట్రోల్ బంక్ సిబ్బందిగా పనిచేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే సంప్రదించవచ్చు. ఎంపికైన వారికి నెలకు ఆకర్షణీయమైన వేతనం అందించబడుతుంది. క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్‌లో ఎమ్.టి. సెక్షన్ ఆర్.ఐ. వెంకటేష్ గారిని సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8712670281

... పి.ఆర్.ఓ.

జిల్లా పోలీస్ కార్యాలయం

జోగుళాంబ గద్వాల జిల్లా



## వనపర్తి వృద్ధుడికి కొత్త జీవితం.. అరుదైన బీటింగ్ హార్ట్ బైపాస్‌తో ప్రాణాలు కాపాడిన యశోదా వైద్యులు




**వనపర్తి, జూలై 2 (సి.కే. న్యూస్):**
మరణం అంచుల వరకు వెళ్లిన ఓ గుండె రోగికి అత్యాధునిక వైద్యంతో కొత్త జీవితం ప్రసాదించారు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు. వనపర్తి జిల్లాకు చెందిన 61 ఏళ్ల ఎస్. కృష్ణప్రసాద్ అత్యంత ప్రమాదకరమైన లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ (ఎల్‌ఎంసీఏ)తో పాటు ట్రిపుల్ వెసెల్ డిసీజ్ (టీవీడీ)తో తీవ్రంగా బాధపడుతున్నారు. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో తీవ్ర అడ్డంకులు ఏర్పడటంతో ఎప్పుడైనా ప్రాణాపాయం సంభవించే పరిస్థితి నెలకొంది.
గత ఆరు నెలలుగా ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను పరీక్షించిన వైద్యులు అత్యవసరంగా శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించారు. యశోదా ఆసుపత్రి కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ & వాస్క్యులర్ సర్జన్ డా. వెంగల్ రెడ్డి ఎస్. నేతృత్వంలో గుండెను ఆపకుండా ఆఫ్-పంప్ కొరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (ఓపీసీఏబీ x3) పద్ధతిలో అరుదైన బీటింగ్ హార్ట్ ట్రిపుల్ బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.
శస్త్రచికిత్స అనంతరం ప్రత్యేక కార్డియాక్ క్రిటికల్ కేర్‌లో చికిత్స అందించగా రోగి వేగంగా కోలుకుని స్వయంగా నడిచే స్థితికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు వైద్యులు తెలిపారు.
డా. వెంగల్ రెడ్డి మాట్లాడుతూ, "లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. గుండెను ఆపకుండా బీటింగ్ హార్ట్‌పై బైపాస్ చేయడం అత్యున్నత నైపుణ్యం అవసరమైన ప్రక్రియ. సకాలంలో చికిత్స అందడంతో రోగి ప్రాణాలు కాపాడగలిగాం" అని తెలిపారు.
యశోదా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం, బహుళ విభాగాల సమన్వయంతో ఇలాంటి క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొంది. "సకాలంలో పరీక్షలు చేయించుకోవడం, ఛాతీ నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం వల్లే ప్రాణాలను కాపాడుకోవచ్చు" అని వైద్యులు ప్రజలకు సూచించారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరం...

పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్

**పెబ్బేరు జూలై02 (సి కే న్యూస్)**



నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరమని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సూచించారు. పెబ్బేరు మండలం మరియు పట్టణంలోని వివిధ ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేయగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా పెబ్బేరు బైపాస్ రోడ్డులో అటు రంగాపూర్ వెళ్లే రూటు గాని ఇటు కొత్తకోట వెళ్లే రోడ్డు గానీ ఇటీవలి కాలంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి.. ఈ ప్రమాదాల నేపథ్యంలో రాత్రి సమయంలో నేషనల్ హైవేపై ఉన్న హైమాస్ట్ లైట్లు వెలుగుతున్నాయా లేదా అని సందేహంతో పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తన టీంతో కలిసి గురువారం సాయంత్రం హైవేపై ఉన్న లైటులను పరిశీలించారు. చాలా చోట్ల లైట్లు మరమ్మతులకు గురైనట్లు ఆయన గుర్తించారు. ఈ విషయాన్ని నేషనల్ హైవే అధికారులకు తెలియజేసి వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని తెలిపారు.

## పెండింగ్ డీఏలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలి




**పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలు, పెన్షనర్ల బకాయిలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు చింతకాని మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇటీవల ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పి ఆర్ సి , పెండింగ్ డీఏలు, పెన్షనర్ల బకాయిలు, పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంవిచారకరమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా తక్షణమే పి ఆర్ సి ప్రకటించి, పెండింగ్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరారు. అలాగే సిపిఎస్ రద్దు విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడే విధంగా హెల్త్ కార్డుల మార్గదర్శకాలను త్వరగా విడుదల చేసి, సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. అంతకుముందు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పందిళ్లపల్లి, జడ్పీహెచ్ఎస్ నామవరం, జడ్పీహెచ్ఎస్ తిమ్మినేనిపాలెం, జడ్పీహెచ్ఎస్ చిన్నమండవ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగులవంచ, జడ్పీహెచ్ఎస్ నేరడ తదితర పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల శాఖ అధ్యక్షుడు ఎన్. విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి బి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.బడిబాట కార్యక్రమం, జనాభా లెక్కల (సెన్సస్) విధులను విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులను కట్టా శేఖర్ రావు అభినందించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయ్ అమృత్ కుమార్, మండల అధ్యక్షుడు ఎన్. విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి బి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా బాధ్యులు టి. సుదర్శనం, మండల బాధ్యులు చంద్రరావు, సత్యనారాయణరెడ్డి, కృష్ణారావు, నాగేశ్వరరావు, సురేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ గణేష్‌కు బీఆర్ఎస్ నేతల ఘన సన్మానం

**పెబ్బేరు జూలై02 (సి కే న్యూస్)** పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గణేష్‌కు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరు పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలని, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, వనపర్తి రోడ్ రహదారుల అభివృద్ధి వంటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ గణేష్‌ను కోరారు. ఈ సందర్భంగా దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను



సత్వరమే పరిష్కరిస్తూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కమిషనర్ పూర్తి స్థాయిలో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ లో తక్షణ ప్రవేశాలు



**కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి**

**జూలై 02 (సి కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలోని గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఈనెల 4 న తక్షణ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ చక్రవర్తి తెలిపారు, ఈ ఈ ఈ, డి ఎం ఈ, సివిల్ స్కోర్స్ లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు, పాలీసెట్ - 26 లో ర్యాంకు సాధించి, కౌన్సిలింగ్ లో సీట్ పొందని,విద్యార్థులు, ఉత్తీర్ణులు కానీ విద్యార్థులతో పాటు పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు కూడా అర్హులు అని అన్నారు,

## శివ సాయి సీడ్స్ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ వీరబాబు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: మండలంలోని తిరుమలాపురం గ్రామంలో శివ సాయి సీడ్స్ కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో అందుబాటులో ఉన్న బీపీటీ--5204 వరి విత్తనాలను కొనుగోలు చేశారు.లి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ విత్తనాలు, ప్రభుత్వం సబ్సిడీపై అందించే విత్తనాలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.లి ప్రస్తుతం బీపీటీ--5204 రకం వరి విత్తనాలు 30 కిలోలు, 25 కిలోల సంచుల్లో, జీనెక్స్ అయాన్--2025 రకం వరి విత్తనాలు 10 కిలోల సంచుల్లో లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం గుర్తించిన ఈ విత్తనాలతో సాగు చేసిన రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వరి కొనుగోలుపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ లభిస్తుందని తెలిపారు.
అలాగే పత్తి పంటలో కలుపు నివారణ కోసం అడామా (ౠఝుఝు) కంపెనీ అజిల్ (ౠస్త్రఅశ్రీ), గోద్రెజ్ (+శీఙతీవయ) కంపెనీ హిట్‌వీడ్ (ఎఱ్షవవఎ) కలుపు నివారణ మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
అదేవిధంగా అన్ని రకాల పంటలకు అవసరమైన నాణ్యమైన పురుగుమందులు, కలుపు నివారణ మందులు, వ్యవసాయ ఉత్పత్తులు శివ సాయి సీడ్స్‌లో లభిస్తున్నాయని పేర్కొన్నారు.లి
శివ సాయి సీడ్స్ నిర్వాహకుడు వీరభద్రం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, కలుపు నివారణ మందులు సరసమైన ధరలకు అందిస్తున్నామని, అవసరమైన వ్యవసాయ సలహాలు కూడా ఇస్తున్నామని తెలిపారు.
చిరునామా: శివ సాయి సీడ్స్, తిరుమలాపురం గ్రామం.లి చింతకాని మండలం, ఖమ్మం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 63009 27386.



## పోగుళ్లపల్లిలో విషాదం.. ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

సికే న్యూస్ కొత్తగూడ మండల ప్రతినిది



కొత్తగూడ, మండలంలోని పోగుళ్లపల్లి గ్రామంలో ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదాన్ని నింపింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, పోగుళ్లపల్లి గ్రామానికి చెందిన పెండ్లి రాజేందర్, దేవకీ దంపతులు ఉపాధి కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లగా, వారి పెద్ద కుమార్తె పెండ్లి చందన (16) వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో అమ్మమ్మ వద్ద ఉంటూ పదో తరగతి పూర్తి చేసింది. ఇంటర్‌లో చేరేందుకు గురువారం స్వగ్రామానికి వచ్చిన చందన, ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.
సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. చందన చేతిలో ఓ లేఖ లభించడంతో ఆత్మహత్యకు గల కారణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లేఖలోని వివరాలతో పాటు అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.

## వ్యవసాయ పొలం దున్నుతూ గుండెపోటుతో మృతి చెందిన యువ రైతు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :కేటీదొడ్డి:-



వ్యవసాయ పొలం దున్నుతూ ఓ యువ రైతు మృతి చెందారు. ఈ ఘటన గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాల ప్రకారం.. చింతలకుంట గ్రామానికి చెందిన యువరైతు మాల వీరేష్(30) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. గురువారం తన వ్యవసాయ పొలం దున్నుతూన్న క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఆ యువ రైతుకు భార్య, కూతురు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనతో చింతలకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## చేనేత సహకార సంఘాల ఎన్నికలు: గద్వాలలో నామినేషన్ పర్వం ప్రారంభం:



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** చేనేత సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ పర్వం ప్రశాంతంగా ప్రారంభమైంది. గద్వాల పట్టణంలో మొత్తం నాలుగు చేనేత సహకార సంఘాలు ఉండగా, భవాని నగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరి మిక్సర్ ఫ్యాబ్రిక్ చేనేత సహకార సంఘంలో తొలి రోజు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి.
మహిళా రిజర్వేషన్ కోటా కింద లికొంకటి అనిత నామినేషన్ దాఖలు చేయగా, జనరల్ కేటగిరి కోటా కింద లిఏర్వాషన్న, ఒగ్గు శివ, బండారి శ్రీనివాసులు వేర్వేరుగా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.
సంఘ ఎన్నికల అధికారి శ్రీధర్ గౌడ్ నామినేషన్ పత్రాలను స్వీకరించి, తొలి రోజు మొత్తం మధ్యాహ్నం ఒంటి గంట వరకు నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ మేరకు తదుపరి ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.
చేనేత సహకార సంఘాల ఎన్నికల నేపథ్యంలో సభ్యుల్లో ఆసక్తి నెలకొనగా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.

## sir ప్రక్రియ. భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ సిటీ బ్యూరో. సికె న్యూస్ : ఈరోజు ూ×= ప్రక్రియలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ సిటీలో గల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మరియు పార్లమెంట్ ఇంచార్జ్ అహ్మద్ నసిర్ పాల్గొన్నారు. అనంతరం ూ×= ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి .... మాట్లాడుతూ బి ఎల్ ఏ అధికారులు బూత్ లెవల్ ఎజెంట్లు తో ప్రతి ఇంటింటా తిరుగుతూ ఓటర్ల జాబితాను పరిశీలించాలని,ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ లు ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచే ఓటు పరిరక్షించే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఈ. సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.

## కోళ్ల ఫారాల దుర్వాసన నుంచి విముక్తి కల్పించాలి..





రంగారెడ్డి జిల్లా, యాచారం, జులై 2, సికె న్యూస్ :యాచారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో కోళ్ల ఫారాల నుంచి వెలువడుతున్న దుర్వాసన, ఈగలు, దోమల బెడద నుంచి గ్రామ ప్రజలను రక్షించాలని భారతీయ జనతా పార్టీ మండల నాయకుడు నడికుడి కృష్ణ, వార్డు సభ్యులు కావలి కిరణ్ కుమార్, కొమ్ము యాదయ్య, రైతులు గౌరిగె మల్లేష్, గౌర పర్వతాలు కోరారు. కోళ్ల ఫారాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా కూరగాయల సాగుకు తీవ్ర నష్టం జరుగుతోందని వారు తెలిపారు. ఈగలు, దోమల వల్ల పాలిచ్చే ఆవులు, గేదెలు రోగాల బారిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు ఫారాల యజమానులకు ఫిర్యాదు చేసినా సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సాయంత్రం వేళల్లో దుర్వాసన భరించలేని స్థాయికి చేరుతోందని, గ్రామ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోళ్ల ఫారాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టించి, దుర్వాసన, ఈగలు, దోమల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి.



వరంగల్ సిటీ బ్యూరో. సికె న్యూస్ :
జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి వి.బి.నిర్మలా గీతాంబబి గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- జులై, 18వ తేదీ శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు.

ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ (చెక్ బౌన్స్) కేసులపై ప్రత్యేక లోక్ అదాలత్ ను వరంగల్ జిల్లా కోర్టులో మరియు నర్సంపేట కోర్టులో నిర్వహిస్తున్నాము అని తెలిపారు. ఇట్టి కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలుపారు. కావున ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు.

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ లో ఎన్.ఐ.యాక్ట్ కేసులు - 2364 ఉండగా 276 కేసులు రాజీ కోసము గుర్తించబడినవిగా తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు శిక్షణ పొందిన మీడియేటర్లను మరియు న్యాయమూర్తులను మధ్యవర్తులుగా నియమించి, పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నాము. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో నెగిషియబుల్ ఇన్స్టుమెంట్ యాక్ట్ కేసుల పరిష్కారానికై చోలామండలం మరియు శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ వారు 40 నుండి 50% వరకు రాయితీ పొందే అవకాశం కక్షిదారులకు ఉందని, అందుకు బ్యాంకులు కూడా సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఈరోజు నుండి 18 వ తేదీ వరకు ఏ రోజులోనైననూ రాజీ పడవచ్చు అని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేశారు.ఈ సమావేశంలో న్యాయమూర్తి జె.మైత్రేయి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.ప్రదీప్, వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.హెచ్. ఉపేందర్ మరియు చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్ష పదవి చుట్టూ ఉత్కంఠం.

- "ఆ రెండు మండలాల అధ్యక్షుడి పదవికి బేరం కుదరలేదా.? లేక.!"
- "ఆ రెండు మండలాల విషయంలో జోక్యం చేసుకోమంటూ జారుతున్న మంత్రుల మాట వైనం."
- "చిన్న పదవి నిర్ణయం కోసం, పెద్ద అగ్రనేతల అవస్థలు."
- "మండల అగ్ర నేతల ఫోన్ కాల్స్ ని అధిష్టానం పెడచెవిన పెట్టడానికి గల గోప్యం ఏంటి.?."
- "ఇజ్జత్ మే సవాల్ గా మారిన మండల అధ్యక్షుడి పదవి. ఓటమిపాలైతే" పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడతారా, పార్టీకి శాశ్వతంగా దూరమైతారా.?"
- "రెండు మండలాల్లో 'అధ్యక్ష' పోరు.. అధిష్టానానికి తప్పని 'తలపోటు'.!"
- "పాత-కొత్త నేతల మధ్య ముదురుతున్న విభేదాలు."
- "అధిష్టాన జాబితాలో ఆ రెండు మండలాల పేర్లు నిలిపివేత. తెరవెనుక ముమ్మర పైరవీలు"
- "ఈ రెండు మండలాలలో నాయకులది ఆడింది ఆట, పాడింది పాట, అందుకే అధ్యక్షుడి పదవి కోసం ఈ వేటనా.!"
- "ఆగడాలకి అడ్డొస్తున్న అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు.."
- "ఖర్చుకు వెనకాడనంటున్న అభ్యర్థులు లక్షల ఖర్చు వెనకున్న లెక్క ఏంటి.?"

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"
ములుగు జిల్లా లో తాజాగా అధికార ప్రభుత్వం మండల అధ్యక్షుడి పదవులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పరితపిస్తూ రాత్రనక పగలనక పార్టీ గెలుపు కోసం శ్రమించిన మండల నాయకులను గుర్తించి. మండల అధ్యక్షత బాధ్యతలను అప్పగించారు.. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని రెండు మండలాల పేర్లు అధిష్టానం విడుదల చేసిన జాబితాలో కానరాకపోవడంతో.. జిల్లా వ్యాప్తంగా పలు రకాల అనుమానాలకి దారి తీస్తున్నాయి... ఆ రెండు మండలాల పార్టీ అధ్యక్ష పదవుల ఎంపిక ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది...రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ఒక ఎత్తయితే, ఈ రెండు మండలాల సమీకరణాలు మరో ఎత్తుగా మారాయి. నియోజకవర్గ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈ రెండు స్థానాల్లో కుమ్ములాటలు పతాక స్థాయికి చేరడంతో, అభ్యర్థుల ఎంపిక అధిష్టానానికి పెను సవాల్‌గా మారింది. గ్రూపు రాజకీయాల తాకిడి ఏ స్థాయికి చేరిందంటే, మండల స్థాయి అగ్రనేతలు చేస్తున్న ఫోన్లను సైతం పార్టీ హైకమాండ్ పక్కన పెట్టేయడం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది..

'ఏఐ టెక్నాలజీ'కే సవాల్ విసురుతున్న మైండ్ గేమ్స్!
పార్టీ అంతర్గత బలాబలాలు, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు అధిష్టానం వాడిన ఇటీవల అధునాతన' సర్వే టెక్నాలజీలను సైతం బురిడీ కొట్టించేలా ఇక్కడి నాయకులు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో వాస్తవాలను కప్పిపుచ్చి, తమకు అనుకూలమైన నివేదికలు వెళ్లేలా ఇరు వర్గాలు మైండ్ గేమ్స్ ఆడటంలో సఫలీకృతమయ్యాయి..

మరోవైపు మండల పరిధిలోని ప్రభుత్వ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తీవ్రమయ్యాయి. తమకు అనుకూలంగా పనులు చేయించుకుంటూ, ప్రత్యర్థి వర్గాన్ని దెబ్బతీయడానికి అధికార యంత్రాంగాన్ని వాడుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పదవిని దక్కించుకోవడం కోసం కొందరు నేతలు లక్షల రూపాయలు వెచ్చించేందుకు వెనకాడటం లేదని, ఇప్పుడే ఈ స్థాయిలో ఖర్చు పెడుతుంటే" ఇక పదవి వరించాక వచ్చే 'లెక్కల' సంగతి ఏంటని సొంత పార్టీ కార్యకర్తలే ముక్కున వేలేసుకుంటున్నారు..



ఆ రెండు మండలాల పేర్లు హోల్డ్‌లో పెట్టడానికి అసలు కారణం ఏమై ఉంటది.? అనే అంశం తారా స్థాయికి చేరింది..తుది నిర్ణయాన్ని వాయిదా వేసి కొత్త సమీకరణాలకు అధిష్టానం తెరతీస్తోందా? లేక లోకల్ రింగ్ మాస్టర్ వ్యూహాలకు లొంగిపోతుందా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది..ఈసారి ఎలాగైనా సరే నూతన కార్యకర్తలకు అవకాశం కల్పించి పార్టీలో సరికొత్త ఉత్సాహం నింపాలని అధిష్టానం ఒక ఆలోచన చేస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనను మాజీ మండల అధ్యక్షుడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. ఆయనకు క్షేత్రస్థాయిలో కార్యకర్తల అండతో పాటు, జిల్లా స్థాయి పెద్దల ఆశీస్సులు కూడా గట్టిగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది.పాతవారికే ఇస్తే: పార్టీలో అసంతృప్తి పెరిగి, గ్రూపు తగాదాల వల్ల పార్టీ చీలిపోయే ప్రమాదం ఉంది. అలాగని

కొత్తవారికి అవకాశం ఇస్తే: బలమైన మాజీ నాయకుడు తన వర్గంతో సహా పార్టీకి దూరం జరిగి, రాబోయే ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బతీసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది. నూతన కార్యకర్తలకు అవకాశం కల్పించాలని పార్టీలో గత కొన్ని ఏళ్లుగా పలు రకాల పదవులను పొందిన సీనియర్ నాయకులు తెలుపుతున్నట్టుగా సమాచారం.

ఈ నేపథ్యంలోనే అధిష్టానం విడుదల చేసిన తాజా జాబితాలో ఈ రెండు మండలాల పేర్లు కనిపించకపోవడం వెనుక అసలు రహస్యం దాగి ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అక్రమాల ఆరోపణల వల్ల పార్టీలో చీలిక వస్తోందా? లేక వ్యక్తిగత కక్షసాధింపుల వల్ల ఈ పరిస్థితి దాపురించిందా? అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. తెరవెనుక ఉండి ఇరువర్గాలను శాసిస్తున్న ఆ 'రింగ్ మాస్టర్' వ్యూహాలకు చెక్ పెట్టేలా అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందో చూడాలి మరి. ఏదేమైనా అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేస్తే తప్ప ఈ రాజకీయ దుమారానికి తెరపడేలా లేదు.

# రైతు బ్రతికితేనే దేశం బ్రతుకుతుంది... రైతు కుటుంబం నిలబడితేనే ధర్మం నిలబడుతుంది



## చిన్నమండవ గ్రామంలో మానవత్వం చాటిన కాంగ్రెస్ నాయకత్వం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన రైతు డొక్కుపర్తి కృష్ణ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నబోయిన గోపి యాదవ్ గ్రామ ఇంచార్జ్ కూరపాటి కిషోర్ స్వయంగా పరామర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతు బీమా పథకం కింద 5 లక్షల రూపాయల చెక్కును కృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. పొలంలో పనిచేసే రైతుకు ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడకుండా కాపాడే గొప్ప పథకం ఇది.

ఈ సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి యాదవ్ మాట్లాడుతూ...

తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ రైతు పక్షానే ఉంటుంది. రైతు బీమా లాంటి పథకాలు పేద రైతు కుటుంబాలకు ధైర్యం. రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబాన్ని ప్రమాద బీమా పరిధిలోకి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది" అని స్పష్టం చేశారు.:

ఇటువంటి రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి చిన్నమండవ గ్రామస్తుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

రైతు కన్నీరు తుడిచే ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వం. కష్టంలో ఉన్న కుటుంబానికి చేయూతనిచ్చే నాయకత్వమే నిజమైన నాయకత్వం.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న
చిన్న మండల్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రావు, మండల నాయకులు మండల సేవాదళ్ అధ్యక్షులు సతీష్ నాయకులుమరీదు రామకృష్ణ, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, , డొక్కుపర్తి గోపాలరావు, మాచర్ల చంద్రశేఖర్, జి. వెంకటేశ్వర్లు, పి. సీతయ్య, వార్డు సభ్యులు రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప లో జరిగిన డంపింగ్ యార్డ్ ఎత్తివేత సన్నాహక సమావేశం






- జవహర్ నగర్ జేఏసీ చైర్మన్ షేక్ షావలి, దమ్మాయిగూడ జేఏసీ ఎం.సమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం.
- స్థానిక ఈగ రాజు, మాజి ఉపసర్పంచ్ నర్సింహ్మ గౌడ్ నాయకత్వన కలుషితమైన చెరువును, గుట్టను తలపిస్తున్న చెత్త డంపును పరిశీలించిన రెండు జేఏసీల నేతలు.
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.ఎస్.పి. జాతీయ నేత జానకిరామ్.
- బరించలేని దుర్గందాన్ని వెదజల్లుతున్న డంపు యార్డును బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సికె న్యూస్ :
బరించలేని దుర్గందాన్ని వెదజల్లే రాంకీ డంపింగ్ యార్డును బేషరతుగా తొలగించాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి మరియు యాంటి డంపింగ్ యార్డు దమ్మాయిగూడ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. 2026, జూలై-2, గురువారం రోజున కీసర సర్కిల్, బండ్లగూడ లోని, రాజీవ్ గృహకల్పలో జవహర్ నగర్ జేఏసీ చైర్మన్ షేక్ షావలి, దమ్మాయిగూడ జేఏసి ఎం.సమ్మిరెడ్డి అధ్యక్షతన స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ పెద్దలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈగ రాజు, జవహర్ నగర్ మాజీ ఉపసర్పంచ్ ఆర్. నర్సింహ్మా గౌడ్ నాయకత్వాన కలుషితమైన చెరువులను, నేలను పరిశీలించారు. దుర్గంధం వెదజల్లే రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగించే వరకు ఉద్యమిద్దామని నినదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.ఎస్.పి. జాతీయ నేత జానకిరామ్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా 20 లక్షల మంది, పరోక్షంగా 30 లక్షల మంది ప్రజల పాలిట శాపంగా, ప్రమాదకరంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు మారిందని ఎండగట్టారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ప్రభుత్వం డంపింగ్ యార్డు ఎత్తివేతకు సుముఖంగా ఉన్న పరిస్థితుల్లో, డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న ప్రజలలో నెలకొన్న అభద్రతను తొలగించేలా, వారి ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, జీవించేహక్కులో బాగంగా యుద్ధ ప్రాతిపదికన, శాస్త్రీయ పద్ధతులను ననుసరించి డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం టి.శివన్నారాయణ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ గడ్డం సదానందం. జవహర్ నగర్ మాజీ ప్రజాప్రతినిధి ఎ.సుబ్రమణ్యం, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునిత, టియుసిఐ వి.ప్రవీణ్, బి.ఎన్.ఆర్. కె.ఎస్. సూర వెంకటయ్య, పిఓడబ్ల్యూ లక్ష్మీబాయ్, నాగారం అశోక్, రాజీవ్ గృహకల్ప ప్రసిడెంట్ పోతరాజు రాములు, కార్యదర్శి ఈగరాజు, సలహాదారుడు నర్సింహ్మా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.నరేష్,సిపిఎం విజయ్ కుమార్, జాన్, వినయ్, కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ శ్వేతరాజు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.